

# సచ్చరిత్ర జ్ఞానయజ్ఞ ప్రసాదము

శ్రీ షిర్డీ సాయి సచ్చరిత్ర జ్ఞానయజ్ఞాలలో, సత్సంగాలలో
సాయి కథలను. తత్త్వాన్ని వినిపిస్తూ,
సాయి భక్తులకు సుపరిచితులయిన
శ్రీ కృష్ణావర్ఝుల రాజేంద్ర ప్రసాద్ గారు రచించిన సాయి చాలీసా,
పల్లకీ సేవ తదితర భక్తిగీతాలు ఈ పుస్తకములో ఉన్నాయి.

**పుస్తకం వెల రు. 5-00 (ఐదు రూపాయలు)**

శ్రీ కృష్ణావర్ఝుల రాజేంద్ర ప్రసాద్ గళంలో ఈ పుస్తకంలోని
భక్తిగీతాలను ఆడియో కేసెట్‌లో విని, ఆనందించండి.

| | |
|---|---|
| శ్రీ సాయినాథ సంకీర్తన | - రు. 30/- |
| శ్రీ సాయికథాగానలహరి | - రు. 35/- |
| శ్రీ సాయి కథాగానలహరి | - రు. 100/- CD |
| శ్రీ సాయి కథా గీతమాల | - రు. 30/- |


వివరములకు
శ్రీ షిర్డీసాయి సచ్చరిత్ర జ్ఞానయజ్ఞ సమితి
3-73, ఉప్పల్ బస్‌డిపో ఎదురుగా, ఉప్పల్, హైదరాబాద్.
ఫోన్:040-27200546.
E-mail ID : krprasad2001@yahoo.com Visit Website: abchood.com/0546




# శ్రీ సాయిబాబా అష్టోత్తర శతనామావళి

(ప్రతినామం ముందు "ఓం" అని చివర "నమః" అని చదువుకొనవలెను.)

శ్రీ సాయినాథాయ
లక్ష్మీనారాయణాయ
శ్రీ కృష్ణరామ శివమారుత్యాది రూపాయ
శేషసాయినే
గోదావరీ తట షిరిడీవాసినే
భక్త హృదయాలయాయ
సర్వ హృద్వాసినే
భూతావాసాయ
భూతభవిష్యద్భావ వర్జితాయ
కాలాతీతాయ
కాలాయ
కాలకాలాయ
కాలదర్పదమనాయ
మృత్యుంజయాయ
అమర్త్యాయ
మర్త్యాభయప్రదాయ
జీవాధారాయ
సర్వాధారాయ
భక్తావనసమర్థాయ
భక్తావన ప్రతిజ్ఞాయ
అన్నవస్త్రదాయ
ఆరోగ్యక్షేమదాయ
ధనమాంగల్యదాయ
బుద్ధి సిద్ధిప్రదాయ
పుత్రమిత్ర కళత్రబంధుదాయ
యోగక్షేమవహాయ
ఆపద్బాంధవాయ

మార్గబంధవే
భుక్తిముక్తిస్వర్గాపవర్గదాయ
ప్రియాయ
ప్రతివర్ధనాయ
అంతర్యామినే
సచ్చిదాత్మనే
నిత్యానందాయ
పరమసుఖదాయ
పరమేశ్వరాయ
పరబ్రహ్మణే
పరమాత్మనే
జ్ఞానస్వరూపిణే
జగత:పిత్రే
భక్తానాంమాతృదాతృ పితామహాయ
భక్తా భయప్రదాయ
భక్తపరాధీనాయ
భక్తానుగ్రహకారకాయ
శరణాగతవత్సలాయ
భక్తిశక్తిప్రదాయ
జ్ఞానవైరాగ్యదాయ
ప్రేమప్రదాయ
సంశయహృదయదౌర్బల్య-
పాపకర్మవాసనాక్షయకరాయ
హృదయగ్రంధి భేదకాయ
కర్మధ్వంసినే
శుద్ధసత్వ స్థితాయ
గుణాతీత గుణాత్మనే
అనంతకళ్యాణ గుణాయ
అమిత పరాక్రమాయ
జయినే
దుర్దర్షాక్షోభ్యాయ
అపరాజితాయ
త్రిలోకేషు అవిఘాతగతయే
అశక్యరహితాయ
సర్వశక్తిమూర్తయే



సురూప సుందరాయ
సులోచనాయ
బహురూపవిశ్వమూర్తయే
అరూపావ్యక్తాయ
అచింత్యాయ
సూక్ష్మాయ
సర్వాంతర్యామినే
మనోవాగతీతాయ
ప్రేమమూర్తయే
సులభదుర్లభాయ
అసహాయ సహాయాయ
అనాథ నాథ దీన బంధవే
సర్వభారభృతే
అకర్మానేక కర్మసుకర్మణే
పుణ్యశ్రవణ కీర్తనాయ
తీర్థాయ
వాసుదేవాయ
సతాంగతయే
సత్పరాయణాయ
లోకనాథాయ
పావనానఘాయ
అమృతాంశవే
భాస్కర ప్రభాయ
బ్రహ్మచర్య తపశ్చర్యాది సుకృతాయ
సత్యధర్మ పరాయణాయ
సిద్ధేశ్వరాయ
సిద్ధ సంకల్పాయ
యోగేశ్వరాయ
భగవతే
భక్త వత్సలాయ
సత్పురుషాయ
పురుషోత్తమాయ
సత్యతత్వబోధకాయ
కామాధి సర్వ అజ్ఞాన ధ్వంసినే

అభేదా నందాను భవప్రదాయ సంసార సర్వ దు:ఖక్షయ కరాయ

సమసర్వమత సమ్మతాయ సర్వవిత్సరతో ముఖాయ

శ్రీ దక్షిణా మూర్తయే సర్వాంతర్బహిస్థితాయ

శ్రీ వేంకటేశ రమణాయ సర్వమంగళకరాయ

అద్భుతానంద చర్యాయ సర్వాభీష్టప్రదాయ

ప్రపన్నార్తిహరాయ సమరస సన్మార్గస్థాపనాయ

## ఓం సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయ నమః

## దత్తపరంపర - భజన

దత్తం భజే గురుదత్తం భజే - అత్రి అనసూయ పుత్ర దత్తం భజే ॥ద॥

శ్రీ పాదవల్లభ దత్తంభజే - నృశింహ సరస్వతి దత్తంభజే ॥ద॥

మాణిక్య ప్రభుదేవ దత్తంభజే - స్వామీ సమర్థ దత్తం భజే ॥ద॥

శ్రీ సాయినాథా దత్తం భజే - రాజేంద్ర సన్నుత దత్తం భజే ॥ద॥



## సాయినాథ చాలీసా



శ్రీ కరుడౌ సద్గురువు పదములు!
పరమాత్ముని పరిపూర్ణ రూపములు!
సాయినాథుని అభయ సూత్రములు!
నమ్మినవారికి జ్ఞానదీపములు!

1. జయసాయినాథ పరాత్పరరూపా -
   జయ షిరిడీశా చిన్మయరూపా
2. తల్లిదండ్రులు ఎవరో తెలియదు -
   కులమత వివరములసలే తెలియదు
3. దర్శనమిచ్చెను బాలఫకీరుగ -
   భావన కందని భగవంతునిగా
4. మహల్సపతి మది పిలిచిన దైవము -
   షిరిడీ పురమున వెలసిన దైవము
5. గుల్మము జాడ తెలిపినందుకు -
   నీరూ, నిప్పూ చూపిన తీరుకు
6. చాంద్‌పాటిల్ అచ్చెరువొందెను -
   భక్తునిగా శరణాగతివేడెను

7. రవితేజస్సును కలిగిన యోగీ -
రాగద్వేషములు లేని విరాగి

8. చంద్రుని బోలిన చక్కని సాయి -
చల్లని దీవెన లిచ్చును హాయి

9. యోగిరూపధర హే మహిమాన్విత -
పావనచరిత ఋషిజన సేవిత

10. భక్తజనావన హృదయవిహారీ -
భవభయహారీ కఫ్నీదారీ

11. భగవద్గీతకు భాష్యము చెప్పెను -
ఖురాను పదముల అర్థము చెప్పెను

12. నరనరాలను శుద్ధిపరిచెను -
ఖండయోగమున ఘనుడని చాటెను

13. గురుకటాక్షమును పొందిన ఘనుడు -
సద్గురువై దయచూపే ఘనుడు

14. అన్నదాతహే అభయ ప్రదాతా -
ఆశ్రితులకు ఆనంద ప్రదాతా

15. ఆశాపాశములేని పవిత్రుడు -
అగణిత గుణగణ దివ్యచరిత్రుడు



16. భక్త రక్షణా దీక్షావ్రతుడు -
భుక్తీ ముక్తీ యిచ్చే దేవుడు

17. మృతుడై మళ్లీ జీవము పొందెను -
మాధవమహిమను మహిలో చూపెను

18. నీళ్లతో వెలిగే దీపకాంతులు -
నివ్వెరపోయిరి షిర్డీ ప్రజలు

19. పంచ భూతముల అధిదేవతవు -
భూతభేతాళ నిరోధకుడవు

20. భిక్షమడిగెను తన భక్తులను -
కర్మఫలితమును తనకిమ్మనెను

21. కుష్ఠురోగమే కనుమరుగాయెను -
భాగోజీ నీ దాసుడాయెను

22. బాయిజామాతకు మోక్షదాతవు -
తాత్యాకేమో ప్రాణదాతవు

23. శ్యామానమ్మిన హితుడవు నీవే -
రాధామాయికి స్వామివి నీవే

24. చంద్రోర్కరుడే నీ దరిచేరెను -
దాసగణుడు నీ ఘనతను చాటెను

25. గౌలిబువాకు విఠలదేవుడవు -
ఖోజోకరునకు దత్తదేవుడవు

26. బాంద్రావనితకు నీవే గణపతి -
నిమోన్కరునకు నీవే మారుతి

27. రాముడె నీవని డాక్టరు చెప్పెను -
సత్యదేవుడని గణుడు పలికెను

28. మేఘా నమ్మిన శివుడవు నీవే -
ఫాకే నమ్మిన అల్లా నీవే

29. సకల దేవతారూపము నీవే -
సకల చరాచర జగత్తు నీవే

30. యోగశక్తితో వెలిగించిన ధుని -
పాపాలను కాల్చేసే పావని

31. మైనాతాయిని రక్షించినదీ -
ఇహపరాలకు ఔషధమైనది

32. భక్తులకిచ్చెను బాబా ఊది -
ధుని అందించిన దివ్య విభూతి

33. గోధుమపిండితొ కలరా ఆగెను -
అన్నా సాహెబ్ అచ్చెరువొందెను.



34. బాబాలీలలు కథగా వ్రాసెను -
హేమాదిపంతని బిరుదు పొందెను

35. మసీదు మారెను ద్వారకమాయిగ -
మహిలో వెలిగెను పుణ్య తీర్థముగ

36. సమాధి కోవెల బూటీ కట్టెను -
ఆశ్రితులకు అది అభయము నిచ్చును

37. అందమైన సమ్మోహనమూర్తీ -
సచ్చిదానంద చిన్మయమూర్తీ

38. జైజైజై అను దివ్యకీర్తనలు ॥జై॥
భక్తులు పాడే నాల్గు హారతులు

39. ఈ చాలీసా సాయీశునిదీ -
సుఖసంపదలను అందించేది

40. రాజేంద్రుని మదిలో పలికించెను -
తన లీలగ భక్తులకు అందించెను ॥జయ॥

మానవరూపము దాల్చిన ఈశా
మంగళకరుదగు షిర్డీశా
సదా హృదయ మందిరమున నిలచే
సామరూపధర సాయీశా

# భక్తి గీతాలు

## అందరినీ రక్షించు సాయినాథుడు

అందరినీ రక్షించు సాయినాథుడు
అందరిలో నివసించే సాయినాథుడు
ఎందరెందరో సేవలందుకున్న ఘనుడాతడు
ఎన్నెన్నో మహిమలతో భక్తులబ్రోచే ఆతడు ॥అందరినీ॥

బ్రహ్మాది దేవతల రూపమతడు
హరి హరానాధుడైన స్వామి అతడు
అంతటా నిలిచియుండు ఆదిపరాశక్తి అతడు
అన్ని రూపాలలో అగుపించే దేవుడతడు ॥

భాగోజీ కుష్ఠువ్యాధి హతమార్చినాడు
నీళ్లతో దీపాలను వెలిగించినాడు
దాస మహల్సాపతికి సాయిగా నిలిచినాడు
ద్వారకామాయిలోన దేవునిగా వెలిసినాడు ॥

బాధలలో ఆదుకునే బంధువతడు
రోగాలను మసిజేసే వైద్యుడతడు
రాజాధిరాజయోగి రాజ సద్గురువతడు
రాజేంద్రుడు నమ్ముకున్న దేవాధిదేవుడతడు ॥



## సాయిరహమ్ నజర్ కరనా

(దాస్‌గణు పాట - తెలుగు అనువాదం)

సాయిదయతో మముగనుమా - పిల్లలనూ కాపాడుమా ॥సాయి॥
నేనంధుడను నీ బందీని - నాకా ప్రభువును జూపుమా ॥సాయి॥
జగతిలో నిను నే గుర్తించితిని - ఇక ఈ లోకముసున్నా ॥సాయి॥
ఇపుడే మనగలడీ దాసగణూ - అలసిపోయె నా అహము ॥సాయి॥

కరుణతో మము జూడు మాదేవ సాయి -
నీవు తప్ప మాకెవరు తల్లితండ్రీ అన్నా ॥కరుణ॥

గ్రుడ్డివానిని నేను నీ బందీని -
తెలియదు నా కసలు - భగవంతుడెవరో ॥కరుణ॥

పనికి మాలిన వెన్నో సంపాదించాను -
కడకు రారుతోడూ - ఇటనుండి ఎవరు ॥కరుణ॥

నీదు మసీదులో చీపిరి గణుడు
మాదేవదేవుడు - నీవె బాబాసాయి ॥కరుణ॥





# చావడి ఉత్సవము

(పాట - రాగం : మధ్యమావతి: తాళం: ఆది)

అపురూపమైనది పల్లకిసేవ - షిరిడీలో సాయికి పల్లకి సేవ ॥అపు॥

అపురూపమది అసమానమదీ చావడి వెళ్లే ఊరేగింపది ॥అపు॥

సుస్వరములతో పాటలు పాడగ - తకిట తకిటయని తాళము లేయగ
ద్వారకమాయి పరవశించగ - బాబా ఎదురుగ భజనలు సాగగ
ప్రతి గురువారము ఆనందముగ - భక్తులు చేసే·సంకీర్తనముగ ॥అపు॥

ద్వారకమాయిని అలంకరించిరి - తులసికోటకు మెరుగులు దిద్దిరి
పల్లకినేమో సిద్ధము చేసిరి - శ్యామకర్ణినీ సింగారించిరి
శేజహారతికి ముందే జనము - చూడగ వచ్చిరి ఆ ఉత్సవము ॥అపు॥

మసీదు నిండా భక్తులు జేరిరి - బారులు తీరి బయటకు నిలిచిరి
కొందరు దివిటీలను వెలిగించిరి - రక్షక భటులుగ కొందరు నిలిచిరి
సాయినాథుని సేవకులమనీ - షిరిడీ చేరిరి దివ్యోత్సవమనీ
భక్త మహల్సుడు కుడివైపుండగ - ఎడమవైపున తాత్య ఉండగ
సాయినాధుడూ లేచినిలువగా - వెనుక ఛత్రమును జోగ్ పట్టగా



మంగళధ్వనులూ మారుమ్రోగంగా - షిరిడి పురమె పులకించగా ॥అపు॥

చిలుమును కఫినిలోన వేసుకొని - సటకానెమో చంక బెట్టుకొని
ఉత్తరీయమును పైన వేసుకొని - తాత్యాయిచ్చిన శాలువేసుకుని
కదిలెను బాబా యోగీశ్వరుడిగ - దత్తదేవుడని భక్తులు పొగడగ ॥అపు॥

వాయిద్యాలు మారుమ్రోగెను - టపాకాయలు ఫెళఫెళ పేలెను
ధునిలో కట్టెలు సాయి కదిల్చెను - మసీదులోని దీపము నార్పెను
నడిచే నేలపై గుడ్డలు పరచగ - సాయి అడుగులకు మడుగులు వొత్తగ ॥అపు॥

సంతోషముతో మనస్సుప్పొంగెను - భక్తమహల్సుడు నృత్యము చేసెను
శ్యామకర్ణము ముందుగ నడిచెను - బాబా నామము మిన్ను ముట్టెను
మసీదు నుండీ బయటకు వచ్చెను - చావడి వైపు సాయి నడిచెను ॥అపు॥

తూరుపు దిక్కున భానుని పోలెను - సంధ్యా సమయము సూర్యుని పోలెను.
ఉత్తర దిక్కుకు బాబా చూసెను - పరధ్యానములో ఋషిగా నిలిచెను
సద్గురు సాయీ నిరంజనుడిగా - నడిచెను అందరిలోన దేవునిగ ॥అపు॥

రంగురంగుల దీపము లెట్టిరి - నిలువుటద్దములు వ్రేలాడగట్టిరి
తెల్లని రంగును కప్పుకువేసిరి - భక్తులు చావడి నలంకరించిరి

ముందుగ తాత్యాలోనికి వెళ్లెను - ఆసనమేసి సాయిని పిలిచెను ॥అపు॥

మఖమల్ కోటును సాయికి తొడిగిరి -కస్తూరి నామము తిలకము దిద్దిరి
కుచ్చు కిరీటము తలపై బెట్టిరి - మెడలో మాలలు నగలు వేసిరి
సాయి ముఖమెంతో ప్రకాశించగా - కన్నులు ఆర్పక భక్తులు జూడగ ॥అపు॥

గద్దెపై సాయి కూర్చుని యుండగ - నిమోన్కరుడూ ఛత్రము పట్టగ
సాయి చేతులకు గంధము పూయగ - తాంబూలమును సమర్పించగ
వెండి పళ్లెములో కాళ్లు కడుగగా - అర్ఘ్యపాద్యములు జోగ్ యివ్వగా ॥అపు॥

మోహములేని నిరాడంబరుని - అవధూతయగు ఆ పరమాత్ముని
భక్తుల ప్రేమకు లొంగేదేవుని - చావడిలో నిదురించే సాయిని
అర్చన చేసి, హారతులివ్వగ - భక్తులు హృదయానందము నొందగ ॥అపు॥

కనివిని ఎరుగని దివ్యోత్సవమని - యిక ముందెన్నడు జరుగబోదనీ
మనమున తలచిన శాంతికల్గునని - చెడుకలలేవీ నిద్రలో రావని
హేమాది పంతు వర్ణించినదీ - రాజేంద్రుడు పాటగ మలచినదీ
అపురూపమైనది పల్లకీసేవ - షిరిడీలో సాయికి పల్లకి సేవ ॥అపు॥



# అఖిలాండకోటి - బ్రహ్మాండ నాయకా

(ఓవాళూ ఆరతీ మాఝూ - మాదిరి)

అఖిలాండకోటి - బ్రహ్మాండనాయకా సాయి మహదేవా
- షిరిడీ సాయిమహదేవా
అంతట నీవే - అన్నిట నీవే - అలరారే దేవా ॥అఖి॥

సంసారపు సంద్రము దాటగ - నావవు నీవేగా
బాబా నావవు నీవేగా
సన్మార్గములో మమ్ముల నడిపే సద్గురు నీవేగా ॥అఖి॥

నమ్మిన భక్తుల కొంగు బంగారు వేల్పువు నీవేగా
బాబా వేల్పువు నీవేగా
నానా సాహెబ్ దర్పము నణచిన దైవము నీవేగా ॥అఖి॥

నీ భిక్షపాత్రలో భిక్షము వేసి - ధన్యత పొందిరిగా
బాబా ధన్యత పొందిరిగా
నిఖిలేశ్వరునికి భిక్షము వేసే - భాగ్యము పొందిరిగా ॥అఖి॥

దయగలతల్లి - ద్వారకమాయిలో బాబా నివసించే -
షిరిడీ బాబా నివసించే
దిగ్ దిగంతముల భక్తులందరికి దీవెనలందించె ॥అఖి॥

ద్వారకలో ఆ మురళీధరుడే షిరిడీలో వెలసె
బాబా షిరిడీలో వెలసె
కృష్ణుని కోవెల సమాధి నెలవై భక్తుల దీవించె ॥అఖి॥
సరిగమ పదనీ - సప్తస్వరముల నాదము నీవేగా
బాబా నాదము నీవేగా
తాళగతులతో నాట్యమాడు నటరాజువు నీవేగా ॥అఖి॥
ఆర్తితో పిలిచిన అభయము నిచ్చెడి ఆపద్బాంధవుడూ
బాబా ఆపద్బాంధవుడు
ఆలన పాలన అన్నీ చూసే మా ప్రియ మాధవుడూ ॥అఖి॥
మూర్ఖులమౌ మా మనసుకు శాంతిని ప్రసాదించు దేవా
బాబా ప్రసాదించు దేవా
మ్రొక్కిన దాసుడు రాజేంద్రునికి స్వామివి నీవేగా ॥అఖి॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్‌కీ జై

శ్రీ షిర్డీ సాయిసచ్చరిత్ర జ్ఞానమండప
నిర్మాణ / నిర్వహణలో సహకరించి తద్వారా
సాయి తత్త్వ ప్రచారంలో భాగస్వాములు కండి.

*Contributions may kindly send through cheques / D.D.*
*in favour of*
"SRI SHIRDI SAI SACHARITHRA GNANA YAGNA SAMITHI"



# నవవిధ భక్తిమాలిక

(రాగము - హిందోళ)

మనసున నిలువుమురా నిత్యము
అంతరంగమున అధికారివిగా
సాయీ మమ్మేలు మా మాధవునిగ ॥మనసున॥

తియ్యని నీ కథలు శ్రద్ధగా వినుటకు
నీ మాటలనే మనన చేయుటకు
భక్తితో నిన్నే కీర్తించుటకు
శక్తి నొసగు నీ శరణాగతులకు ॥మనసున॥

గురువుల గురువగు నీ పాదసేవకు
తన్మయునిగ నిను అర్పించుటకు
తలవంచి నీకు నమస్కరించుటకు
దీవెన లొసగుము నీ భక్తులకు ॥మనసున॥

స్వామీ నీకు దాస్యము చేయుటకు
ప్రేమతో సఖునిగ నిను గొలుచుటకు
ఆత్మనివేదన సమర్పించుటకు
రాజేంద్రుని కరుణించి బ్రోచుటకు ॥మనసున॥

# సాయితత్త్వ గీతం

సాయినామమె తలచు మనసా
సాయి పదములె నమ్మి సద్గతిని పొందగా ॥సాయి॥

నేనన్న అహమేల మనసా
నీకంతు పట్టనివేళ గతి ఎవ్వరే మనసా ॥సాయి॥

అటూ యిటూ తిరగకే మనసా
ఆరు నూరైనా గురువు (సాయి) పదములెనమ్ము ॥సాయి॥

కోర్కెలతో కొలవకే మనసా
నీ క్షేమాన్ని కోరు బాబాదే భారమను ॥సాయి॥

తనువుతో మదమేల మనసా
తరియింప జన్మకు సాయియే శరణుయని ॥సాయి॥

ఈ జన్మ ఫలముగను మనసా
జనన మరణములేని సాయి పదమునె నమ్ము ॥సాయి॥

ఘనుడవని పొగడేరు మనసా
ఘనుడవని ఉప్పొంగి సాయినే మరవకు ॥సాయి॥

కోపాతాపాలేల మనసా
తనువున్న వరకు సాయినే నమ్ముకొని ॥సాయి॥

కడతేరు దారిగను మనసా
కరుణించు రాజేంద్రు నుతునిగను మనసా ॥సాయి॥



# ధన్యుడైన మేఘాశ్యామ్

ధన్యుడైనాడయ్య నీ దరిని జేరీ భక్తితో మేఘా నీ సేవ జేసి
శివుడవే నీవనీ పూజించి నాడూ నీ చెంతనే తనువు చాలించి నాడూ ॥ధన్య॥

శివ పంచాక్షరీ జపియించు వాడూ
షిరిడీకి నీ చేత ఈడ్వబడినాడూ
సర్వజ్ఞు డౌ శివుడవని తెలుసుకున్నాడు
దాసుడై స్థిరముగా నీ చెంతె ఉన్నాడు ॥ధన్య॥

గుళ్లలో దేవుళ్లపూజ చేసేవాడు
వసురూపమౌ నిన్ను భక్తితో కొలిచాడు
బిల్వాలతో పాద పూజ చేసేవాడు
నగుమోముగల నీకు హారతిచ్చేవాడు ॥ధన్య॥

హరహరాగంగంటు అభిషేకమును చేసె
పరమేశుడౌ నీకు తల మాత్రమే తడిసె
త్రీశూలమును గీయ ఆశీస్సులను పొందె
శివలింగమును పొంది భద్రముగ పూజించె ॥ధన్య॥

సాయిపద సన్నిధిలో ముక్తి నొందినవాడు
షిరిడీలో శివునిలో లీనమైనాడూ
రాజేంద్రు మదినేలు సాయి సేవకుడూ
నిజమైన భక్తునిగ మెప్పు పొందినవాడు ॥ధన్య॥

# కలకండవంటివీ కథలు

కలకండవంటివీ కథలు, మదిని తియ్యగా చేసేవి శ్రీసాయికథలు
ఆనందమిచ్చేవి ఐశ్వర్యమే యివి అమృతముకన్నా ఎంతో గొప్పవీ ॥కల॥
కలరాను ఆపిన గోధుమల పిండి కథ
కనువిప్పు కల్గించు మహిమాన్వితుని కథ ॥కల॥
వంకాయవేపుడు కూర కోరిన కథ
మేధస్సు కందనీ సాయి పరమాత్మ కథ ॥కల॥
చోళ్కారుకిచ్చినా తేనేటి విందు కథ
పంచదారా వంటి శ్రీ సాయి మనసు కథ ॥కల॥
ముసలమ్మ పంపిన జామపండ్లా కథ
మరుపన్నదే రాని సాయి మాధవుని కథ ॥కల॥
రవ్వకేసరి నివేదించినప్పటి కథ,
తనివితీరా భక్తుడారగించిన కథ ॥కల॥
ఉపవాసమని తలచి బొబ్బట్లు తిన్న కథ
సాయి తత్త్వము తెలుపు గోఖలే భార్యకథ ॥కల॥
గింజలేని ద్రాక్ష పండ్లనిచ్చిన కథ
మనసెరిగిన సాయి ఘనత చాటిన కథ ॥కల॥
చిక్కనీ మజ్జిగా చవి చూపినా కథ
తత్త్వసారమె సాయి అందించినా కథ ॥కల॥
పరమాన్నమేమాకు సాయి సచ్చరిత కథ
రాజేంద్రునీ నోట వినిపించు సాయి కథ ॥కల॥





# శ్రీ రామ నవమి ఉత్సవాలు



(పాట)

శ్రీరామనవమినాడు - షిరిడీలో వేడుకల తీరుచూడు
భక్తులంతకలసినారు జాతి మతము మరిచినారు
సంకీర్తన చేసినారు సాయిని పూజించినారు ॥శ్రీరామ॥

గోపాలరావూ దామూ అణ్ణాకు అమీరుషక్కరులకు
కొడుకు పుట్టినందుకు
భక్తితో బాబాకు సత్కారము చేసినారు.
రామనవమిరోజువారు ఉరుసును మొదలెట్టినారు ॥శ్రీరామ॥

పగలేమో హిందువుల జండాల ఉత్సవము -
రాత్రివేళ ముస్లిముల చందనపు ఉత్సవము
భాజా భజంత్రీతో ఊరేగింపు జేసే -
బాబా వద్దకు చేరి ఆశీస్సులు పొందినారు ॥శ్రీరామ॥

మసీదును శుభ్రపరిచి సున్నాలను వేసినది -
సాయి తిరుగు వీధులను ఊడ్చి శుభ్రపరిచినది

భక్తులకు భోజనాలు ప్రసాదాలు చేసినది -
రాధాకృష్ణమాయి సేవ భక్తులకాదర్శమైంది ॥శ్రీ॥

బావిలో ఉప్పునీరు మంచి నీరుగా మారెను -
భక్తులకు నీటి కొరత సాయినాథుడే తీర్చెను
పందిళ్ళు వేశారు, అంగళ్ళు పెట్టారు -
కుస్తీ పోటీలు పెట్టి బహుమతులనుయిచ్చారు ॥శ్రీ॥

తేనె తుట్టెలాగ షిరిడీ ప్రజలతో నిండింది -
ద్వారకామాయి బృందావనమైనది
భక్తితో చేసినారు నామ సంకీర్తన -
పేదలకు చేసినారు అన్న సంతర్పణ ॥శ్రీ॥

జోగేశ్వరభీష్మతలపు ఆచరణలో పెట్టినారు -
రామజన్మదినోత్సవము చేయాలనుకున్నారు
హరికథతో ప్రారంభము చేయాలనుకున్నారు -
సాయి చెంత భక్తులంత సమావేశమయినారు ॥శ్రీ॥

ఉయ్యాలను తెచ్చారు బాబా ముందు కట్టారు -
మసీదును చక్కగా ముస్తాబు చేశారు.
హరిదాసు రామకథను ఆరంభించారు
పూలమాలవేసి సాయి గౌరవించారు ॥శ్రీ॥



హరికథాముగియగానే గులాలు పొడి చల్లారు -
కంటిలో పడినందుకు సాయి రుద్రుడైనారు
తిట్లకు భయపడి కొందరు పారి పోయినారు -
నైజము తెలిసినవారు సాయి వద్దె ఉన్నారు ॥శ్రీ॥

ఊయలను తీయబోగ బాబా వద్దన్నారు -
మర్నాడు కలాహండి చేయాలని చెప్పారు
ఏటేటా ఉత్సవాలు వృద్ధి చెందినాయి -
భక్తులకు నీడనిచ్చె ద్వారకామాయి ॥శ్రీ॥

సద్గురువు సేవలో రామజన్మోత్సవము -
సాయిభక్తులు చేసే కల్యాణోత్సవము
సేవకుడగు రాజేంద్రుడు కీర్తించు ఉత్సవము -
సచ్చరిత్ర వివరించే రామనవమి ఉత్సవము ॥శ్రీ॥

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై**





# సాయిమాత

రచన: శ్రీ దుర్గా సుబ్రహ్మణ్యం గారు.



ద్వారకామాయిలో దయగల సాయీ
సాయిమాతవె నీవు సాయిమాతవె ॥ద్వా॥

అన్నదానమె చేసి అన్నపూర్ణవైనావు
ధునిలో విభూతినిచ్చి అష్టలక్ష్మివైనావు ॥ద్వా॥

నింబవృక్ష చల్లదనం నీవడియే సాయి
దయగల తల్లీ ద్వారకామాయి ॥ద్వా॥

సప్తశృంగినీవె సద్గురువు నీవె
నీ బిడ్డలకేమీ భయము లేదుసాయి ॥ద్వా॥

హేమాది పంతుచే నీ కథలు రాయించి
సచ్చరిత్ర నందించి సరస్వతివైనావు ॥ద్వా॥

నీ కథలను వినిపించు రాజేంద్రుని వాక్కులో
భారతివై భాగ్యాన్ని ప్రసాదించు సాయి ॥ద్వా॥



# సాయి విభూతి

ఈశ్వరుడిచ్చిన ఊది సాయీశ్వరుడిచ్చిన విభూతి
భక్తుల పాలిటి సాయి రక్ష అది అక్షయ మగు ఐశ్వర్య మిచ్చునది ॥ఈ॥

నారిపుండును నయముచేసినది - పిళ్ళేకు చేసిన గొప్ప చికిత్సది
రాచకురుపును మసి చేసినది - డాక్టరుకే ఆశ్చర్యమైనది
ద్వారావతిలో ధునిలోది - ప్రేమతో బాబా పంచినదీ ॥ఈ॥

శ్యామా మరదలి ప్లేగు జ్వరమును - సాయి విభూతీ నయము చేసేను
నిద్ర పట్టనీ రోగము పోయెను - మూత్ర కోశములో రాళ్లే పోయెను
జామ్నేరు లీల అద్భుతమైనది - మైనా తాయిని కాపాడినది ॥ఈ॥

ఇరాని బాలిక మూర్ఛను ఆపెను - భీమాజి పాటతో క్షయ నయమయ్యెను
కాన్పు సమయమున తల్లిని కాపాడె - భీమాజి భార్య ప్రార్థనమన్నించె
వివేకమిచ్చి మోక్షమిచ్చునది - పవిత్రమైనది పరమార్థమది ॥ఈ॥

కల్యాణరాముని అడిగినది - సాయి భక్తులనుదుటన బెట్టినది
హేమాది పంతుకు స్ఫూర్తి నిచ్చినది - చరిత్ర రాసే శక్తి నిచ్చినది
ప్రాణము పోసే సంజీవని అది - రాజేంద్రుని కడదాక బ్రోచునది ॥ఈ॥

## శేజ్ ఆరతి

(పవళింపు సేవ ఆరతి)

ఓవాళూ ఆరతీ మాఝూ సద్గురునాథా - మాఝూ సాయినాథా

పాంచాహి తత్త్వాంచా దీప - లావిలా ఆతా !

నిర్గుణాచీ స్థితికైసీ ఆకారా ఆలీ - బాబా ఆకారా ఆలీ

సర్వాఘటీ భరూని ఉరలీ - సాయి మావులి ॥ఓవాళూ॥

రజతమ సత్త్వతిఘే మాయా ప్రసావలీ - బాబామాయాప్రసావలీ

మాయేచియే పోటీకైసీ - మాయా ఉద్భవలీ ॥ఓవాళూ॥

సప్తసాగరీ కైసా బాబా ఖేళ్ మాండిలా - బాబా ఖేళ్ మాండిలా

ఖేళూనియా ఖేళ్ అవఘా - విస్తార కేలా ॥ఓవాళూ॥

బ్రహ్మాండీచి రచనా కైసీ దాఖవిలీ డోళా - బాబా దాఖవిలీ డోళా

తుకాహ్మణే మాఝూ స్వామీ - కృపాళూ భోళా ॥ఓవాళూ॥



## అతాస్వామీ సుఖేనిద్రా....

(పవళింపుసేవ - తెలుగు అనువాదం)

హాయిగా నిదురించుము సాయీ అవధూతగా నీవూ,

బాబా అవధూతగ నీవూ

చిన్మయునిగ పవళింపు సుఖముగా పరమాత్మగ నీవూ ॥హాయిగా॥

వైరాగ్యమనే చీపురుతో - ఆస్థలమును చిమ్మితిని ॥బా॥స్థలము॥

కరుణారసమను నీళ్లను జల్లి - శుభ్రము చేసితిని ॥హాయిగా॥

అందమైన ఆ పాన్పుకు మెట్లూ - నవవిధ భక్తులెగా ॥బా॥నవ॥

జ్ఞానమనే సెమ్మెలో దీపమునే వెలిగించితిగా ॥హాయిగా॥

భక్తి భావమను మంచమును నా యెదలో వుంచితినీ ॥బా.యెదలో॥

చక్కని పూలతో ఆపానుపును - అలంకరించితినీ ॥హాయిగా॥

ద్వైతమనే తలుపులు మూసి ఒకటిగ జేసితిని ॥బా॥ఒకటిగ॥

చెడు తలపులనే ముడులను విప్పి తెరనే వేసితిని ॥హాయిగా॥

ఆశాతృష్ణా కల్పనలనే అలజడులే లేక ॥బా॥అలజడు॥

ధయాక్షమా శాంతులతో దాసులు సేవింపా ॥హాయిగా॥

అలక్ష్యమగు సుఖముల శాలువ బాబాగైకొనుమా ॥బా॥శాలువ॥

నిరంజనుడవై సద్గురు స్వామీ పవళింపుము దేవా ॥హాయిగ॥





# షిర్డీలో తిరిగిన దేవుడు

షిర్డీలో తిరిగిన దేవుడూ
సీమోల్లంఘనము చేసిన విజయుడు ॥షిర్డీలో॥

నల్లురిలో తిరిగినా నారాయణుడు
నమ్మిన వారికి సర్వేశ్వరుడూ
ముగ్గురమ్మలకన్న మూలపు అమ్మతడు
ముమూర్తులా స్వామి దత్తాత్రేయుడూ ॥షిర్డీలో॥

అవతార పురుషుడై లోకానికొచ్చారు.
కార్యమైపోగానే అవ్యక్తమైనారు
భక్తుడికి దేహాన్ని త్యాగమే చేశారు
తన సమాధిని తానే నిర్మింపజేశారు ॥షిర్డీలో॥

బూటీ, శ్యామాకు కలలో చెప్పారు
గుడితోపాటు ఇల్లు కట్టన్నారు
ధనవంతుడౌ బూటి ధన్యుడైనారు
సాయి సమాధి-మందిరము కట్టారు ॥షిర్డీలో॥

వంటిపై దుస్తులను ధునిలో వేశారు
జమదగ్నిలా సాయి కళ్ళెర్రజేశారు
సీమోల్లంఘన ముందె సూచించారు
ఆ పండుగ రోజె తన దేహమొదిలారు ॥షిర్డీలో॥

తాత్యా చావు తిధి ముందే చెప్పారు
అది జరుగకుండా అడ్డుపడ్డారు
తన ప్రాణమే యిచ్చి బ్రతికించినారు
షిరిడీని శోకములో ముంచెత్తినారు ॥షిర్డీలో॥

తొమ్మిదీ నాణేలు లక్ష్మికీ యిచ్చారు
బయ్యాజీ వడిలో ఒరిగి పోయినారు
నీమోన్కరుడూ నీళ్ళు తాపాడు
భాగోజి అది చూచి పెద్దగా అరిచాడు ॥షిర్డీలో॥

మూడు రోజులకూ తిరిగి వస్తాననీ
రాకుంటే తనకూ గోరీ కట్టమని
చెప్పిపడకున్నారు మహల్సపతివడిలో
మృతుడై కదిలారు మళ్ళీ ఆవడిలో ॥షిర్డీలో॥



రామాయణాన్ని బాబా విన్నారు
ఇటుక విరిగిపోతె అదె సూచనన్నారు
దానమే చేశారు దేహాన్ని వదిలారు
దైవుడై సమాధి - గుడిలో ఉన్నారు ॥షిర్డీలో॥

మసీదు కూలింది వెళుతున్నాననీ
'బఖ్లల్' పూలతో దేహాన్ని కప్పమని
పండరిలో గణుకూ కలలో చెప్పారు
అతడొచ్చి షిరిడీలో భజనలు చేశారు ॥షిర్డీలో॥

క్రిష్ణ మూర్తి పెట్ట, అనుమతిని కోరారు
కలసి మన ముందాము అని సాయి చెప్పారు
ఆమాట నిజమైంది సాయిమందిరమైంది
కోట్లాది భక్తులకు పూజించు స్థలమైంది ॥షిర్డీలో॥

సమాధిలోనుంచి బదులు చెబుతున్నారు
శరణన్నవారికి చెంతనే ఉన్నారు
సచ్చరిత తానై అభయమిస్తున్నారు.
రాజేంద్ర వినుతుడై రక్షిస్తు ఉన్నారు ॥షిర్డీలో॥

"సచ్చిదానంద రూపాయ సకల సంపత్ ప్రదాయినే
షిర్డీశ్వరాయదేవాయ సాయినాథాయ మంగళం"

"తత్పురుషాయ విద్మహే షిర్డి వాసాయ ధీమహి
తన్నోసాయినాథ ప్రచో దయాత్"



సాయి సచ్చరిత్ర గ్రంథ కర్త
హేమాద్ పంత్ అని బాబాచే పిలవబడిన అన్నాసాహెబ్ దభోల్కర్

షిర్డి దర్శన్
(షిర్డీలో చూడవలసిన ముఖ్యమైన స్థలములు)
1. ద్వారకామాయి 2. గురుస్థాన్ 3. సమాధి మందిరము
4. చావడి 5. ఖండోబా మందిరము

**షిర్డీ పోస్టల్ అడ్రస్:**
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
శ్రీ సాయి బాబా సంస్థాన్
షిర్డీ - 423 109
అహమద్ నగర్ జిల్లా, మహారాష్ట్ర

**Shirdi Postal Address:**
Executive Officer
Sri Saibaba Sansthan,
Shirdi - 423 109,
Ahmednagar Dist.,
Maharastra



సాయినాథ చాలీసా పుట్టిన స్థలము
సచ్చరిత్ర మొట్ట మొదటి జ్ఞాన యజ్ఞము
40 రోజుల పాటు జరిగిన స్థలము
శ్రీ నాగసాయి నిలయం,
పైఅంతస్థు, ఉప్పల్ బస్ డిపో ఎదురుగా, హైదరాబాద్.

# శ్రీ షిర్డీ సాయి సచ్చరిత్ర జ్ఞాన మండపమును దర్శించండి



సచ్చరిత్ర జ్ఞానమండపములో శ్రీ సద్గురు సాయినాథ మహరాజ్